# రుగ్వేద కాలం

1. రుగ్వేదాన్ని ఇంగ్లిషులోకి అనువదిం చింది?
   ఎ) ఛార్లెస్ వికిన్స్ బి) విలియం జోన్స్ సి) మార్టియమ్ వీలర్
   డి) మాక్స్‌ముల్లర్
2. 'ఆర్య' అనే పదం దేనిని సూచిస్తుంది?
   ఎ) భాష బి) జాతి
   సి) ప్రాంతం డి) సంస్కృతి
3. వేదాల్లో 'క్రిష్ణ ఆయ' అనే పదం దేనికి సంబంధించింది?
   ఎ) బంగారం బి) వెండి
   సి) ఇనుము డి) రాగి
4. భగవద్గీతను ఆంగ్లంలోకి అనువదించిన వారు?
   ఎ) మాక్స్ ముల్లర్ బి) విలియం జోన్స్ సి) ఛార్లెస్ వికిన్స్ డి) వి.ఎ. స్మిత్
5. రాజు 'సామ్రాట్' కావడానికి నిర్వహిం చాల్సిన యజ్ఞం?
   ఎ) అశ్వమేధ బి) వాజపేయ సి) రాజసూయ డి) ఉపనయనం
6. 'దైవ' వివాహం ఏ వర్ణానికి సంబంధిం చింది?
   ఎ) బ్రాహ్మణ బి) క్షత్రియ
   సి) వైశ్య డి) శూద్ర
7. జనకుడు ఏ రాజ్యానికి అధిపతి?
   ఎ) కాశి బి) పాంచాల
   సి) మగధ డి) వైదేహ
8. 'వార్ధకి' అంటే ఎవరు?
   ఎ) మంగలి బి) చాకలి
   సి) వడ్రంగిడి) స్వర్ణకారుడు
9. నాలుగు ఆశ్రమాల ప్రస్తావన మొదటిసారిగా ఏ గ్రంథంలో కనిపిస్తుంది.?
   ఎ) జబలోపనిషద్ బి) చాందోగ్య ఉపనిషద్
   సి) బృహద్రన్యక ఉపనిషద్
   డి) ఐతరేయ బ్రాహ్మణం
10. హస్తినాపూర్ రాజధానిగా కలిగిన రాజ్యం?
   ఎ) పాంచాల బి) కురు
   సి) మగధ డి) కోసల

11. వేదాల్లోని ఏ దైవాన్ని గ్రీకు దైవం 'అపోలో'తో పోలుస్తారు?
ఎ) అగ్ని బి) విష్ణు
సి) రుద్ర డి) బ్రహ్మ

12. ఆంధ్రులను ప్రస్తావిస్తున్న మొదటి గ్రంథం?
ఎ) ఋగ్వేదం
బి) చాందోగ్య ఉపనిషద్
సి) ఐతరేయ బ్రాహ్మణం
డి) శతపత బ్రాహ్మణం

13. ఆర్యులు సప్తసింధు నుంచి గంగా మైదాన ప్రాంతాలకు వలస వెళ్లినట్లు చెప్పిన గ్రంథం?
ఎ) రుగ్వేదం బి) శతపత బ్రాహ్మణం
సి) అధర్వణ వేదం
డి) కౌశితకి బ్రాహ్మణం

14. వేదాల్లో ఏ నదిని 'సతుద్రి'గా పేర్కొన్నారు?
ఎ) సట్లేజ్ బి) బియాస్
సి) జీలం డి) చీనాబ్

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1 డి | 2 ఎ | 3 సి | 4 సి | 5 బి |
| 6 ఎ | 7 డి | 8 సి | 9 ఎ | 10 బి |
| 11 సి | 12 సి | 13 బి | 14 ఎ | |